# ఘనంగా నా భూమి - నా దేశం


మొక్కలు నాటుతున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపాలిటీలో మంగళవారం నా భూమి – నా దేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. అనంతరం మాజీ సైనికులను ఘనంగా సత్కరించారు. వసుధకు వందనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజలు మొక్కలు నాటి తమవంతు కర్తవ్యంగా సంరక్షించాలని ఛైర్‌పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాసులు, వైస్‌ఛైర్మన్ వరలక్ష్మి, కౌన్సిలర్ వరదరాజులు, పుష్పావతి, రూపావతి, ఫరూక్, నజీర్, నరేష్, అశ్వరాముడు, సుచరితారెడ్డి, వెంకటరమణ, సులోచన, లక్ష్మీరాణి, నాయకులు రంగస్వామి, సుధాకర్, జీపు రమణ, అశ్వమారెన్న, అన్సర్, పాల్గొన్నారు.

# టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ


టిడిపి నేతలు ఇంటింటా ప్రచారం చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త :** సైకో జగన్‌రెడ్డి అస్తవ్యస్తమైన పరిపాలనతో ఇక్కట్ల పాలవుతున్న ప్రజలకు తెలుగుదేశం పార్టీతోనే వారి భవిష్యత్తకు గ్యారెంటీ వుంటుందని టిడిపి ఇన్‌చార్జ్ హరినాథ్‌గౌడ్ పేర్కొన్నారు. స్థానిక 23వవార్డు చెర్లోపల్లికాలనీ, గాంధీనగర్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు అందచేశారు. విద్య, వ్యవసాయం, మహిళలకు ఉచిత ప్రయాణం, తదితర వాటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్వీర్యం చేసిన పథకాల గురించి వారికి వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ మేరకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ కన్వీనర్లు రవిశంకర్‌గౌడ్, బద్రివలి, ఎస్‌టి సెల్ రాష్ట్ర కార్యదర్శి కోనేటి గోవిందు, టౌన్‌బ్యాంకు అధ్యక్షులు అబ్దుల్‌జిలాన్, కేశవనాయుడు, వేణుగోపాల్, కుళ్లాయి, భాస్కరస్వామి, వెంకటేష్, ఎస్ఎం బాష, మాజీ కౌన్సిలర్ సుంకన్న, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ యుపీఎస్ సీఐ వి.హరినాథ్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**-మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి చేతుల మీదుగా అందుకున్న సీఐ**


ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకొంటున్న ఉరవకొండ యుపీఎస్ సీఐ వి.హరినాథ్

**ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా కలెక్టర్ బి.గౌతమి, ఎస్పీ కంచి శ్రీనివాసరావు సమక్షంలో అవార్డు అందుకున్నారు. అంకిత భావంతో పనిచేసి ఎన్నో కేసులను చేధించిన సీఐ వి.హరినాథ్ అవార్డు అందుకోవడంపట్ల ఉరవకొండ యుపీఎస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్ జైన్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ బాలికల గురుకులంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-పట్టణంలో జాతీయ జండాలతో విద్యార్థులు, ఉపాధ్యాయుల భారీ ర్యాలీ**

**ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ సునీత ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మెన్ రాజేష్ జాతీయ జండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించి జాతీయ జండాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల నుండి క్లాక్‌టవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు గుర్రం రామాంజినేయులు, ఎర్రిస్వామి, శ్రీనివాసులు, పురుషోత్తం, పీఈటీ మీన తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతిలో పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**-అందజేసిన పాఠశాల ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయురాలు ఎస్.సుమిత్రదేవి**


విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** 10వ తరగతి పరీక్షల్లో పాఠశాల టాపర్లుగా నిలిచిన మగ్గురు విద్యార్థులకు పాఠశాలలో ఫిజికల్ సైన్సు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్.సుమిత్రదేవి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పట్టణంలోని పాతపేట జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం జరిగిన కార్యక్రమానికి ఇంచార్జ్ హెచ్ఎం ఎ.పద్మావతి అధ్యక్షత వహించగా తల్లిదండ్రుల కమిటీ ఛైర్మెన్ కాసుల ఆంజినేయప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.సుమిత్రదేవి తన తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర్య సమరయోధుడు, రచయిత హిందీ నరసప్ప జ్ఞాపకార్థం మొదటి బహుమతిగా విద్యార్థి డి.శీనకు 2,000 రూపాయలు, రెండవ బహుమతిగా యు.హర్షవర్ధన్‌కు 1,500 రూపాయలు, మూడవ బహుమతిగా కె.కార్తిక్‌కు 1,000 రూపాయలు నగదు ప్రోత్సాహకం అందించి అభినందిస్తూ భవిశత్తులోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.దావుద్, జోసఫ్, ఓబులేసు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కెనరాబాంకు ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ


విద్యార్థులకు ఉపకార వేతనాలు చెక్కులను పంపిణీ చేస్తున్న బ్యాంకు మేనేజర్, సర్పంచు

**గుడిబండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుడిబండ మండల కేంద్రంలోని కెనరాబ్యాంకు మేనేజర్ లోకనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దళిత విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచు కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే దళిత విద్యార్థినులకు కెనరాబ్యాంకు వారు ఉపకార వేతనాలను అందించడం హర్షణీయమని, పేద విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలు ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. తదనంతరం బ్యాంకు మేనేజర్ లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే 5వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి 2500 రూపాయలు, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 5వేలు మొత్తం 22500 రూపాయలను విద్యార్థుల ఖాతాల్లో జమా చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కరుణాకర్‌గౌడ్, బ్యాంకు మేనేజర్ లోకనాథ్‌రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**-ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో ప్రమాదం**


రోడ్డు ప్రమాదంలో గాయపడిన చాబాలకు చెందిన ధనుంజయ

**ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంవద్ద మంగళవారం ఉదయం ద్విచక్రవాహనం అదుపుతప్పి జరిగిన ప్రమాదంతో వాహన చోదకుడు, అదే గ్రామానికి చెందిన ధనుంజయ గాయపడ్డాడు. తన పొలం నుండి ఊరికి వెళుతుండగా ఈ ప్రమాదం జరుగగా 108 అత్యవసర అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన అతన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించింది. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

# పెండింగ్‌లోవున్న జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించకుంటే 23 నుంచి విధుల బహిష్కరణ

**-ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈకు నోటీసు అందించిన ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ కాంట్రాక్టు కార్మికులు**


డీఈఈ అంజుమన్ సఫ్రీన్‌కు వినతిపత్రం అందిస్తున్న కాంట్రాక్టు కార్మికులు

**ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** తమకు రావాల్సిన 4 నెలల పెండింగ్ జీతాలను పెంచి ఇవ్వడంతో పాటు 9 నెలల ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించకుంటే ఈనెల 23వ తేదీ నుండి విధులను బహిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ (సీపీడబ్ల్యూ) స్కీమ్ కాంట్రాక్టు కార్మికులు స్పష్టం చేశారు. మంగళవారం వారు ఈ మేరకు స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో డీఈఈ అంజుమన్ సఫ్రీన్‌కు నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యశాఖ కార్మికులమైన తాము 27 మంది గత 23 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్నామని అయితే కాంట్రాక్టర్ బిల్లులు కాలేదన్న నెపంతో తమను ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. తాము 2021 ఫిబ్రవరిలో సమ్మె చేశామని అప్పుడు పెండింగ్ జీతాలను పెంచిన జీతంతో అకౌంట్‌కు జమ చేస్తామని హామీ ఇచ్చి సమ్మె విరమింపజేశారని అయితే ఇప్పటి వరకు పెంచిన జీతాలమాట అటుంచితే మామూలు జీతాలు కూడా చెల్లించలేదన్నారు. తమకు ఎస్ఎస్ఆర్ రేటు జీతాలు ఆగస్టు 2023 నుంచి అమలు చేయాలని, ఐడీ (గుర్తింపు) కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు కె.శ్రీనివాసులు, సి.కేశవ, జె.ఉమాపతి, మల్లికార్జున, మూర్తి తదితరులు ఉన్నారు.

# లయన్స్‌క్లబ్‌లో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీలకు సన్మానం**

**ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో అధ్యక్షులు యం.సి.జయకృష్ణ జాతీయ జండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు ఉప్పర శ్రీరాములు, యం.సి.నాగభూషణ, ఉప్పర శివన్నలకు శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు యం.సి.జయకృష్ణ మాట్లాడుతూ బ్రిటీష్ నిరంకుశ పాలకుల నుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించుకోవడానికి ఎందరో వీరులు ఎన్నో త్యాగాలు చేశారని వారిని స్మరించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి యం.సురేంద్ర, కోశాధికారి ఇ.శ్రీరాములు, సభ్యులు యేళ్ల ప్రభాకర్‌నాయుడు, టి.గణేష్‌బాబు, డాక్టర్ వి.నారాయణస్వామి, డాక్టర్ హర్షవర్ధన్, సి.నాగేశ్వరరావు, బి.నగేష్‌బాబు, పి.గంగాధర్, జి.కె.శ్రీధర్, కె.బాలచంద్ర, హెచ్.జాబీర్, సాధు విక్రమ్, టి.నజీర్‌సాబ్, బి.లక్ష్మినారాయణ, యం.సోమశేఖర్, సి.భోజరాజు, బి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


జెండా వందనం చేస్తున్న ఎస్ఐ లోకేష్

**మడకశిర ఆగష్టు 15 ప్రభాతవార్త;** డ్రైవర్స్ మరియు ఓనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. డ్రైవర్స్ మరియు ఓనర్స్ వారి కార్యాలయంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎస్ఐ లోకేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎందరో వీరులు చేసిన త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ మరియు ఓనర్‌లు పాల్గొన్నారు.

# మహనీయుల అడుగుజాడల్లో నడుద్దాం-చంద్రశేఖర్


జెండావందనం చేస్తున్న బిజేపి నాయకులు

**మడకశిర ఆగష్టు 15 ప్రభాతవార్త;** పట్టణంలోని పెనుకొండరోడ్డులోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ మరియు రాష్ట్ర మార్కెట్ యార్డు ఆర్‌బికె సెంటర్స్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగలఫలితమే భారతదేశానికి పూర్తి స్వేచ్ఛ లభించిందని వారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కెవిఆర్.గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నారాయణప్ప, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, పెన్నప్ప చీపులేటి నారాయణ, మెళవాయి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జండా

**-ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు -కార్యాలయాలవద్ద జెండా ఎగురవేసిన అధికారులు**




కోర్టువద్ద మహాత్ముని చిత్రపటానికి పూజలు చేస్తున్న ఇంచార్జ్ మేజిస్ట్రేట్ జి.మంజుల,ఉరవకొండ రెవిన్యూ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహశీల్దార్ జి.హరిప్రసాద్, మండల పరిషత్ కార్యాలయం ముందు జండా ఎగురవేస్తున్న ఎంపీపీ చందా చంద్రమ్మ

**ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త :** వాడవాడలా మువ్వన్నెల జండా రెపరెపలాడింది. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఉరవకొండ మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలను ప్రత్యేకంగా ముస్తాబుచేసి జాతిపిత మహాత్మా గాంధీ, ఇతర స్వతంత్ర్య సమరయోధులు, భరతమాత చిత్రపటాలకు పూజలు నిర్వహించిన అనంతరం అధికారులు జెండాను ఎగురవేసి అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. స్థానిక కోర్టులో ఇంచార్జ్ జేఎఫ్‌సీఎం జి.మంజుల, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి.హరిప్రసాద్ మువ్వన్నెల జండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చందా చంద్రమ్మ జండా ఎగురవేయగా జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ పాల్గొన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత జెండా ఎగురవేసిన అనంతరం ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ సిబ్బందితో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక గాంధీ బజార్‌లోని పాత బాలికల ఉన్నత పాఠశాలవద్దగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ఛైర్ పర్సన్ బోయ సుశీలమ్మ జండా ఎగురవేయగా కార్యదర్శి నారాయణస్వామి, పాలకవర్గ సభ్యులు హాజరయ్యారు. పోలీస్ స్టేషన్, రూరల్ సర్కిల్ కార్యాలయం ముందు రూరల్ సీఐ బి.శేఖర్ జండా ఎగురవేయగా ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా॥జి.రామక్రిష్ణ జండా ఎగురవేయగా, హౌసింగ్ కార్యాలయం ముందు డీఈఈ హనుమప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు డీఈఈ అంజుమన్ సఫ్రీన్, సబ్ ట్రెజరీ ముందు ఎస్టీఓ జి.నాగేంద్రబాబు, ఏడీఏ కార్యాలయం ముందు ఏడీఏ పద్మజ, విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ ఎ.భీమలింగయ్య, రాకెట్ల పీహెచ్‌సీ ముందు డాక్టర్ వెంకటేష్‌నాయక్, ఏవీఆర్ పాఠశాల ముందు ప్రిన్సిపాల్ విక్రమ్, ప్రభుత్వ వి శ్రాంత ఉద్యోగుల భవనం ముందు అధ్యక్షులు కె.క్రిష్టప్ప, ప్రభుత్వ ఐటీఐ ముందు ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు, లయన్స్ క్లబ్‌లో అధ్యక్షులు యం.సి.జయకృష్ణ, శ్రీ గాంధీ హరిజన హాస్టల్ ముందు విశ్రాంత సీడీపీఓ యం.రామాంజినమ్మ, టౌన్ బ్యాంకులో ఛైర్మెన్ సాదు కుళ్లాయిస్వామి జండా ఎగురవేయగా ఉపాధ్యక్షులు చంగల మహేష్, మేనేజర్ వేదమూర్తి, డైరెక్టర్లు హాజరయ్యారు. పట్టణంలోని రజా ఏ గౌసే అజాం ఇంట్రిగ్రేటెడ్ స్టడీస్ స్కూల్‌లో విశ్రాంత ఆర్మీ కెప్టెన్ బషీర్ అహ్మద్, సైనికులు మోహమ్మద్ ఇర్షాద్‌లు జండా ఎగురవేశారు. రాజమ్మ ప్రేమ్ బంధన్ చిన్న పిల్లల ఆశ్రమంలో నిర్వాహకులు ఫాస్టర్ సురేష్, లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఫాస్టర్ జగదీష్ జండా ఎగురవేశారు.

# వాడవాడలా ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు


ఐఅండ్‌పిఆర్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న డిపిఆర్‌ఓ వేలాయుధం


మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కదిరి తెలుగు అధ్యాపకులు కె.సుందర మోహన్ రెడ్డి

**పుట్టపర్తిటౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** పట్టణంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పి కార్యాలయంలో ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ ఛైర్‌పర్సన్ లక్ష్మి, వైస్‌ఛైర్మన్ తిప్పన్న, ఐఅండ్‌పిఆర్ కార్యాలయంలో డిపిఆర్‌ఓ వేలాయుధం, పుడా కార్యాలయంలో పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మంగళకర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కరస్పాండెంట్ సురేష్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో డిఎఓ సుబ్బారావు, వివిధ శాఖల కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యందు మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా కదిరి తెలుగు అధ్యాపకులు కె.సుందర మోహన్ రెడ్డి అవార్డును అందుకున్నారు.

# జిల్లాలో హనుమాన్ దర్శన్‌కు ప్రత్యేక బస్సు సర్వీసులు

**-డిపిటిఓ మధుసూధన్**

**శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), ఆగస్టు 15, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా నుండి హనుమాన్ దర్శన్‌కు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణ అధికారి మధుసూదన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని మురడి, నేమకల్లు, కసాపురం, ఆలయాలకు శ్రావణ మాసంను పురస్కరించుకొని శ్రీసత్యసాయి జిల్లా నుండి ఆగస్టు నెలలో 19,22,26,29 తేదీలలో సెప్టెంబర్ నెలలో 2,5,9,12 తేదీలలో జిల్లా వ్యాప్తంగా హిందూపురం, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, పెనుకొండ, మడకశిర డిపోల నుండి ఆయా ఆంజనేయస్వామి దేవాలయాలకు శ్రీసత్యసాయి జిల్లా నుండి ప్రత్యేక సర్వీసులు నడుపబడునని జిల్లా ప్రజారవాణ అధికారి టి.మధుసూధన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం తన కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి జిల్లాలోని ఆరుడిపోలనుండి ప్రత్యేకబస్సులను నడపవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. కావున శ్రీసత్యసాయి జిల్లా భక్తాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఈ ప్రత్యేక బస్సులకు ముందస్తు టికెట్‌లను పొందుటకు సమీప బస్‌స్టేషన్‌లో ఓపిఆర్ఎస్ కౌంటర్ నందు సంప్రదించాలని ఆయన కోరారు.

# నేడు మహాశక్తి ప్రచార కార్యక్రమం

**రొద్దం,ఆగస్టు 15,ప్రభావార్త:** మండల పరిధిలోని చోలేమ ర్రి గ్రామంలో 16-08-23 బుధవారం మధ్యహ్నం 3 గంటలకు మాజీ ముఖ్య మంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు మహిళా సాధికారత కోసం మహాశక్తి ప్రచార రథం సత్యసాయి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బికె పార్థసారథి ఆదేశాల మేరకు ప్రయార కార్యక్రమం జరుగుతుంది.కావున ఈ కార్యక్మమానికి టీడీపీ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,టీడీపీ మహిళమనులు,టీడీపీ కుటుంబ సభ్యులు మరియు మీడియా సోదరులు తప్పక పాల్గొని విజయ వంతం చేయాలని రొద్దం మండల అధ్యక్షులు ఎం,నరహరి తెలిపారు.

# ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృశ్యం

**రొద్దం,ఆగస్టు 15,ప్రభావార్త:** పెనుకొండ ఆఫీసు నందు ఆటస్లు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏజిపి లాయర్ భాస్కర్‌రెడ్డి జండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అలాగే జిల్లా డ్రైవర్లందరూ కలసి పెనుకొండ పట్టణంలో ద్విచక్ర వాహనలతో ర్యాలీ నిర్వహించి దేశ ప్రజలందరికీ ఆలాంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ తరుపు నుండి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో డ్రైవర్లు జిల్లా నాయకులు,మండల నాయకులు,రాష్ట్ర నాయకులు కలసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగ జెండా పండుగ వేడుకలు



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృశ్యాలు

**ధర్మవరం,ఆగస్టు 15,ప్రభాతవార్త:** పట్టణంలో ప్రభుత్వ,ప్రైవేటు కారాకయలయాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలలో జెండా అవిష్కారణ కార్యక్రమం నిర్వహించారు.జాతిపిత మహాత్మగాంధీ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు మరియు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆర్డిఓ, తాశీల్దార్,మున్సిపల్ కమిషనర్,పోలీసు శాఖ అధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో దేశ నాయకుల త్యాగాలను,తెల్లదొరలపై పోరాడిన విషయాలను కొనియాడారు.స్వాతంత్ర్యానికి అతి పెద్ద ప్రజాస్వామ్యానికి ప్రతీక అని సార్వభౌమత్వానికి,ఏకత్వానికి,దేశభక్తికి,మన ఆత్మగౌరవానికి ప్రతీక అని వాదాలు వేరైనా దేశ స్వాతంత్ర ం గమ్మంగా పోరాడారు.అనాటి యోధులు అని సేవలను,త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

# నేడు టీడీపీ కార్యకర్తల సమావేశం

**అమరాపురం,ఆగస్టు 15,ప్రభాతవార్త:** మండల కార్యకర్తల సమావేశాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి ఇంటి ఆవరణంలో మడకశిర నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ గణేష్,మాజీ జడ్పిటిసి నరసింహమూర్తిలు లెలిపారు.కావున మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీకుటుంబ సభ్యులు,టిడిపీ అనుభంద సంస్థల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జాతిపిత సాక్షిగా నన్ను అవమానించారు

**- కనీస గౌరవం కూడా తెలియని ప్రధానోపాధ్యాయురాలు - జడ్పిటిసి పద్మఆక్కులప్ప**


నేలపై కూర్చోని నిరసన తెలియజేస్తున్న రొద్దం జడ్పిటిసి పద్మఅక్కులప్ప

**రొద్దం,ఆగస్టు 15,ప్రభాతవార్త:** పాఠాలు చేప్పే ఉపాధ్యాయులు ప్రోటోకాల్ తెలసి జడ్పిటిసి సభ్యురాలు అయిన నన్ను ఉద్దేశపూర్వకంగా అవమానపరిచాలని పద్మ అక్కులప్ప స్కూల్ ఆవరణంలో నేలపై కూర్చుని నిరసన తెలియజేశారు.వివరాల్లోకి వెలితే జడ్పిహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్య రాయులు చెప్పిన సమయానికి హాజరైన నన్ను కాదని ఎంపీపీ చంద్రశేఖర్ చేత జెండా ఆవిష్కరించారని మండిపడింది. ప్రోటోకాల్ ప్రకారం నన్ను పక్కన పెట్టి ఇలా చేయడం ఎంతవరకు సమంజసం అని జాతీయ జెండా కిందే నిరసన తెలియజేశింది. విషయం తెలుసుకున్న తహశీల్దార్,ఎంపిడిఓ,ఎస్ఐ నాగస్వామి హుటాహుటిన అక్కడికి చేరుకోని జడ్పిటిసి సభ్యురాలు అయిన పద్మా అక్కులప్పకు సర్ది చెప్పి చూశారు.తహశీల్దార్,ఎంటిడిఓ ప్రధానోపాధ్యయులుకి ఏదైనా తెలియకుంటే మమ్మల్ని సంప్రదించాలని తెలసి ఇంలాంటి పొరపాట్లు చేస్తే అందరూ ఇబ్బంది పడాల్సి ఉంటుందని రాబోవు రోజుల్లో ఇలాంటివి పునారావృతం కాకుండా చూసుకోవాలని హితవు పలికారు.జడ్పిటిసి సభ్యురాలు తెలసి మమ్మల్ని అవమాన పరిచాలరి సబ్ కలెక్టర్ దృష్టికి జడ్పి సమావేశంలో మేము అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడంతో స్కూల్ సిబ్బంది అందరూ కలసి పొరపాటు జరిగిందని ముందు ముందు ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడతామని తెలియజేశారు.అనంతరం పద్మఅక్కులప్ప పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పిల్లలకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు ఇలాంటి పొరపాట్లు చేస్తే ఎలా అని రెండు సార్లు జడ్పిటిసి,ఒకసారా ఎంపీపీగా నన్ను ప్రజలు ఆదరించారని ప్రధానోపాధ్యాయురాలు మహిళ నేనే మహిళ అనే ఇంకిత భావం కూడా లేదని ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళల కోసం ఎన్నో సంక్షేమ సథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే మంచి ముఖ్య మంత్రిగా పేరు తెచ్చుకున్నారని ఇక నుంచి అయినా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాలని తెలియజేశారు.ఎప్పుడూ లేని విధంగా స్కూల్‌లో రాజకీయాలు చేసి స్కూల్ పరువు తీయెద్దని కొంత మంది గ్రామస్తులు స్కూల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న మండల అధికారులు

**శెట్టూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త**

అనంతపురంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రజలకు ఉత్తమసేవలను అందించిన శెట్టూరు మండల స్థాయి అధికారులకు మండల తహశీల్దారు ఫణికుమార్, ఉపాధ్యాయుడు బద్దె నాయక్, ఈఓఆర్‌డి రఘురామరావు, ఏపిఓ రమేష , ఈసి వెంకటరమణ, విఆర్‌ఓ యశ్వంత్‌కుమార్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, కలెక్టర్‌గౌతమి, ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవడంతో మండల ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధులు వీరు చేసినసేవలకు ప్రభుత్వం గుర్తించి సత్కరించడం మన ప్రాంతానికి దక్కిన గౌరవంగా భావిస్తూ అవార్డు అందుకున్న అధికారులకు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు.

## గ్రామ వ్యవసాయాధికారికి ఉత్తమ పురస్కారం



మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

యాడికి, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండలంలోని పుప్పాల గ్రామ వ్యవసాయాధికారి త్రిపురకు ఉత్తమ గ్రామ వ్యవసాయాధికారిగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకుంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలో ఆమెకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. పుప్పాల గ్రామ స్థాయిలో పిఎం కిసాన్ ఈకెవైసి, పంట నమోదు, పొలంబడి, సేంద్రీయ వ్యవసాయం వంటి వాటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ పురస్కారం దక్కినట్లు అధికారులు తెలిపారు. తమ గ్రామ వ్యవసాయాధికారి త్రిపురకు పురస్కారం రావడం పట్ల మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష, సహ గ్రామ వ్యవసాయాధికారులు, పుప్పాల గ్రామ రైతులు ఆమెను అభినందించారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన నరేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అతని మిత్రులు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర, శివచక్రవర్తి, రాజు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఒ

పుట్లూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

మండలంలోని చెర్లోపల్లి లోని పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఎంపిడిఒ యోగానందరెడ్డి పరిశీలించారు. ఈనెల 19వతేదీన చెర్లోపల్లి గ్రామ పంచాయతీ 1వవార్డుకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి మౌళిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19వతేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని ఆయన తెలియచేశారు.

## పుట్లూరులో నా భూమి - నా దేశం



కలశాలతో ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు

పుట్లూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండలంలో మంగళవారం నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని 23 గ్రామ పంచాయతీల నుండి మట్టి కలశాలను మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఇక్కడి నుండి ఈ నెల 17వతేదీన శింగనమల నియోజకవర్గ స్థాయిలో జరిగే కార్యక్రమానికి వాటిని పంపడం జరుగుతుందని ఎంపిడిఒ యోగానందరెడ్డి తెలిపారు. అక్కడి నుండి జిల్లా స్థాయికి, రాష్ట్రస్థాయికి తరువాత ఈ నెల 30, 31తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీకి చేర్చడం జరుగుతుందన్నారు. అక్కడ దేశవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల నుండి వచ్చిన మట్టి కలశాల మట్టితో అమరవీరుల స్మృతి చిహ్నం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మురిసిన మువ్వన్నెల జెండా



జెండావందనం చేస్తున్న అధికారులు, సిబ్బంది

పుట్లూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల్లో అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందనం చేశారు. తహాశీల్దార్ కార్యాలయంలో ఎంఇఒ శ్రీదేవి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాఘవరెడ్డి, ఎంపిడిఒ యోగానందరెడ్డి, పోలీసుస్టేషన్‌లో సిఐ వేణుగోపాల్, ఎస్ఐ దిలీప్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పుణ్యఫలముతో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారిని ఎప్పుడూ స్మరించుకుని వారి అడుగుజాడల్లో నడవాలని వారు పేర్కొన్నారు.

## వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

◄ జెండావందనం చేస్తున్న ఫయాజ్‌బాష

## మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాతం

కదిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో మాట్లాడుతున్న వైకాపా నేత మక్బుల్

రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా మంగళవారం కదిరి పట్టణంలో వైకాపా నేత మక్బుల్ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ రకాల అంశాలపై చర్చించి పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు మక్బుల్ వర్గీయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచు

యల్లనూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త



జెండా ఎగురవేస్తున్న సర్పంచు రామాంజులరెడ్డి

మండలంలోని తిరుమలాపురం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సర్పంచు రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

యల్లనూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త



జెండా వందనం చేస్తున్న డిప్యూటి తహాశీల్దార్ శ్వేత, పోలీసులు, సిబ్బంది

మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహాశీల్దార్ శ్వేత, ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒ రామచంద్రారెడ్డి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణ, ఎంఆర్‌సిలో ఎంఇఒ చంద్రశేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లోకేష్‌కుమార్, అగ్రికల్చర్ కార్యాలయంలో ఎఒ రామకృష్ణుడు, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ప్రకాష్‌రెడ్డి, సచివాలయం-2లో పంచాయతీ కార్యదర్శి గీత జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

-పెద్దపప్పూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

◄ మౌర్య పాఠశాలలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ లక్ష్మీనాయక్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి, ఎంపిడిఒ రామకృష్ణ, అగ్రికల్చర్ కార్యాలయంలో ఎఒ ఆంజనేయులు, ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఒ శ్రీదేవి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ ఖాజాహుస్సేన్, మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో హెచ్‌ఎంలు, చిన్నపప్పూరులోని మౌర్య పాఠశాలలో కరస్పాండెంట్ ఆంజనేయులు, శ్రీసాయిరాం పాఠశాలలో కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడారు. మౌర్య, సాయిరాం పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

యాడికి, ఆగస్టు 15 ప్రభాతవార్త



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్యం కొరకు ఆంగ్లేయులతో పోరాడిన విధానం వక్తలు విద్యార్థులకు వివరించారు. రాయలచెరువులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వంద మీటర్ల జాతీయ జెండా ఊరేగింపుగా ప్రదర్శించారు. బ్రిటీష్ వారితో పోరాడి భారతదేశానికి బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసిన విధానం గురించి వివరించారు.

## కిడ్స్ కేవ్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



దేశనాయకుల వేషధారణలో చిన్నారులు

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని కిడ్స్ కేవ్ స్కూల్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం ఎలా వచ్చిందన్న దానిని పిల్లలకు అర్థమయ్యే రీతిలో ప్రముఖులు వివరించారు. అదేవిధంగా విద్యాసంస్థల అధినేత సోముల అనితరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారని వారి త్యాగఫలంగానే మనం ఈ రోజు ఇంత స్వేచ్ఛగా, సంతోషంగా వున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారుల స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ ప్రజలను ఆకట్టుకుంది.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఏడిఏ సత్యనారాయణ



మంత్రి చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న ఏడిఏ సత్యనారాయణ

కదిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త

విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వర్తించిన కదిరి ఏడిఏ సత్యనారాయణ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పుట్టపర్తిలో ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరామ్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ అవార్డు రావడం పట్ల సంతోషకరమైన విషయమని, మరింత బాధ్యతతో విధులు నిర్వర్తించి రైతన్నల సంక్షేమానికి పాటుపడుతానన్నారు.

## మున్సిపల్‌కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కదిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంఆర్ఆర్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు జనార్ధన, కార్యదర్శి బాలకృష్ణ, జిల్లా కోశాధికారి తిరుపాల్, సిఐటియు నాయకులు జగన్‌మోహన్, రామ్మోహన్, ఆంజినేయులు, ముస్తక్ అలీ పాల్గొన్నారు.

## మండలంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

నంబులపూలకుంట, ఆగస్టు 15, ప్రభాతవార్త:



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపిపి ఈటె రాము

77వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాయలంలో మంగళవారం మండల ఎంపిపి ఈటె రాము ఆధ్వర్యంలో మండల వైసిపి శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ముందుగా జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ స్వతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన త్యాగ మూర్తులను స్మరించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కేశవరెడ్డి, ఎంపిడిఒ ఆదినారాయణ, ఎంపిటిసి సభ్యులు కొత్త రంగారెడ్డి, తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సుబహాన్, జేసిఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్ బయారెడ్డి, నాయకులు గోవిందు నాయక్, గోపాల్‌రెడ్డి, నారాయణస్వామి, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు





ప్రత్యేక వేషధారణలో సరస్వతి విద్యా మందిరం పిల్లలు, జెండా వందనం చేస్తున్న చైతన్య పాఠశాల విద్యార్థులు

తనకల్లు, ఆగస్టు 15, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కారాలయాలలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలలు, గ్రంధాలయాలలో, ప్రత్యేకించి కొక్కంటి క్రాస్ నందు సరస్వతి విద్యా మందిరంలో, చైతన్య పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు, వాయిద్యాలు వాయిస్తూ భరత నాట్యంతో స్వతంత్రి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి విద్యా మందిరం నరేష్, చైతన్య విద్యా మందిరం పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలాన్ని మువ్వన్నెల జెండాను నీడన స్మరిద్దాం అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితాలను స్మరించుకుందామని, వారి అడుగు జాడలలో నడవాలని తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గాండ్లపెంట,ఆగస్టు 15,ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వాతంత్రం కోసం పోరాటం చేసిన సమర యోధులను గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా మండలంలోని కేరళ మోడల్ స్కూల్ విద్యార్థుల చేత ర్యాలీని నిర్వహించారు. పిల్లల చేత త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని పూరేగించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపిపి

ముదిగుబ్బ, ఆగస్టు 15 ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ఆదినారాయణయాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండావందనం చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగేంద్ర, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ హేమంత్‌కుమార్ జెండాను ఎగురవేశారు. వైసిపి కార్యాలయంలో మండల ఇన్‌చార్జ్ ఇందుకూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలతో ముదిగుబ్బ పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణత్యాగాలతో భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చిందని తెల్లవారి నుండి మనకు విముక్తి కలిగిందన్నారు. అంతేకాకుండా ఎంతో మంది త్యాగాలతో సాధించిన స్వతంత్రాన్ని ఈ రోజు మనం గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. నేటి తరం వ్యక్తులు ఆనాటి త్యాగధనులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని కొనియాడారు.

## అవార్డు అందుకున్న అధికారులకు ప్రశంసల వెల్లువ



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఈఓఆర్డీ

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 15, ప్రభాతవార్త

ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు పుట్టపర్తిలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంస ప్రతాలు అందుకున్న ఈఓఆర్డీ రాజశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ వెంకటరాముడులకు సహోద్యోగులు, మిత్రులు ప్రశంసలు తెలియచేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సోషల్ మీడియా వేదికగా అకాంక్షించారు.

## స్వాతంత్ర దినోత్సవం రోజున విషాదం

- నిండు ప్రాణాన్ని బలిగొన్న ఎన్ఆర్ఈజిఎస్ అధికారుల నిర్లక్ష్యం

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 15, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఆంజనేయులు

దేశ వ్యాప్తంగా పండుగ జరుపుకునే స్వాతంత్ర దినోత్సవం రోజున ఆ ఇంట విషాదం నెలకొంది. ఉపాధి హామీ పథకం అధికారుల నిర్లక్ష్య ఫలితంగా బోయ ఆంజనేయులు(38) అనే వ్యక్తి నిండు ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. వివరాలు ఇలా ఉన్నాయి ఉదయం 8 గంటల ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కూలీలు, అధికారులు మువ్వన్నెల జెండా ఎగురవేయడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంలో గ్రామ సమీపంలోని చెరువులో జెండా ఎగురవేయడానికి వెళ్ళి మృతి చెందిన దొన్నికోటవారిపల్లికి చెందిన ఆంజనేయులు, బోగానిపల్లికి చెందిన శకంర్‌రెడ్డిలు తమ వంతు సహాయంగా భాగంగా దిమ్మెకు జెండా అమర్చేందుకు ఇనుపపైపును సిద్ధం చేశారు. జెండా దిమ్మెకు అమర్చిన ఆ ఇనుపపైపు గాలికి వరిగి అత్యంత సమీపంలో ఉన్న 11కేవి విద్యుత్ తీగలపై వాలడంతో ఇనుపపైపుకు విద్యుత్ ప్రవహించి కరెంట్ షాక్‌కు గురై శంకర్‌రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడగా ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు జెండా దిమ్మెను మరో చోట నిర్మించి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. ఎస్సై గోపి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కల కారణాలను తెలుకున్నారు. మృతుడు భార్య లీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రెపరెపలాడిన జాతీయ జెండా

-ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తహాశీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన దృశ్యం

అమడగూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహాశీల్దార్, ఎంపిడిఒ, పోలీసుస్టేషన్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఆదర్శ పాఠశాల, జెడ్‌పి పాఠశాలలు, కస్తూరిబా పాఠశాల, మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఆవరణలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసి జెండా వందనం చేశారు. తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మునెప్ప, ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవితశంకర్‌రెడ్డిలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. నేటి విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలన్నారు. అనంతరం వివిధ పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు జిలాన్‌బాష, సంపూర్ణ, మండల వైసిపి పార్టీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, సిబ్బంది, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సిబ్బంది, జెడ్‌పిహెచ్ పాఠశాల సిబ్బంది, వైద్యాధికారి మునా, సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, లోకనాథ్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, జెఇ గుప్తా, శ్రీనివాసులు, ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది, సర్పంచు షబ్బీర్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఎంపిటిసి పెద్దప్పయ్య, సచివాలయం కన్వీనర్ దొడ్డప్ప, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

నల్లమాడ ఆగస్టు 15 ప్రభాతవార్త.



తహాశీల్దార్ కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నల్లమాడలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, జూనియర్ కళాశాల, దొన్నికోట పరిషత్ఉన్నత పాఠశాల, కస్తూరిభా బాలికల పాఠశాలల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తహాశీల్దార్ దేవేంద్రనాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం ఏర్పడి నేటికి 77 సంవత్సరాలు అయిందని ఈ సందర్భంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని వారు తెలిపారు. దీని వెనుక స్వాతంత్ర్య సమరయోదుల కృషి వుందన్నారు. వారు చేసిన అవిరల కృషి, సమరయోదల కృషికి నిజమైన గుర్తింపు ఇచ్చినట్లు అని వారు తెలిపారు.

**విద్యార్థులకు నోట్‌బుక్కులు పంపిణీ :** 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో పాఠశాల కమిటీ చైర్మెన్ కదిరిసాని అమ్మజాన్ తన సొంత నిధులతో విద్యార్థుల అట్టలు,పెన్నులు,బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివే బదులు ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించ్చు,అంతేకాకుండ నవ సమాజ సమాజ స్థాపన కోసం విద్యార్థులు కృషి చేస్తే ప్రగతి పథంలో ప్రయాణించవచ్చన్నారు. ప్రస్తుతం విద్యావ్యవస్థలో అనేక సమూల మార్పులు వచ్చాయని, ఎన్ని మార్పులు వచ్చినా గురువులను గౌరవించలేని విద్యార్థులు వ్యర్థమన్నారు. ఈ కార్యక్రమంలో కదిరిసాని ప్రకాష్, మంగళమడక గణేష్, రఫిలు పాల్గొన్నారు.



అనంతపురం 4వ రోడ్డులో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆటోను సుందరంగా అలంకరించి వేడుకలు జరుపుకుంటున్న షేక్ దాదాపీర్, మిత్ర బృందం

